



WWW.VIJAYAKERATAM.COM RNI: APTEL/2010/34724

# విజయకెరటం

తెలుగు దినపత్రిక

నిజం మా ధ్యేయం - ప్రజలే మా లక్ష్యం

VIJAYA KERATAM TELUGU DAILY




ఆగస్టు 14 శుక్రవారం 2026 | సంపుటి : 18 | సంచిక : 190 | పేజీలు : 4 | వెల రూ. 2.00/- | ఎడిటర్ : యం.డి.మక్సూద్ అహ్మద్

FRIDAY AUGUST 14 2026 | VOL:18 | ISSUE: 190 | PAGES:4 | Rs. 2:00 | EDITOR:MD. MaKsood Ahmed

## ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో సుప్రీంకోర్టుకు రాహుల్ గాంధీ


న్యూఢిల్లీ: ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసును విచారించాలని అలహాబాద్ కోర్టు.. సీబీఐ, ఈడీని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ కేసును ఆగస్టు 17వ తేదీన చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, వీ మోహనతో కూడిన ధర్మాసనం విచారించనున్నది. లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ ఆస్తులపై సీబీఐ ఇచ్చిన వివరణ పట్ల గతంలో



(మిగతా 2వ పేజీలో..)

## జమ్మూకశ్మీర్‌లో భారీ భూకంపం..

హైదరాబాద్ : జమ్మూకశ్మీర్‌లోని లేహ్(లద్దాక్)లో గురువారం ఉదయం భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 5.5 మ్యాగ్నిట్యూడ్‌గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఆఫ్ సిస్మాలజీ వెల్లడించింది. ఈ భూకంపం వల్ల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఈ భూకంపం వల్ల ప్రాణ, ఆస్తి నష్టం సంభవించినట్లు ఇప్పటివరకు ఎలాంటి సమాచారం అందలేదు.



# ఎన్డీఎస్ఏ సూచనల మేరకే మేడిగడ్డ పునరుద్ధరణ

**గూడెందొడ్డి పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుపై కన్సల్టెన్సీ నియామకం**

**ప్రాజెక్టుల పరిహారం.. పునరావాసం వేగవంతం**

**గరిష్ట స్థాయిలో గోదావరి జలాల వినియోగం..నీటి పారుదల సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు**



హైదరాబాద్

జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) సూచనల మేరకే సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల్లో నీటి నిల్వ చేయడంతో పాటు పునరుద్ధరణ పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మూడు బ్యారేజీల్లో తేలిన సాంకేతిక లోపాలు, తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు సీఎంకు వివరించిన సందర్భంలో సీఎం మాట్లాడుతూ.. సొంత నిర్ణయాలు తీసుకుకోకుండా నిపుణుల సలహా మేరకే

(మిగతా 2వ పేజీలో..)

## మోదీ, రాహుల్ గాంధీ సభలో ఉండగా.. పార్లమెంట్ చరిత్రలో కొత్త అధ్యాయం!

**ఆరు చరణాల జాతీయ గేయం ఆలాపన**

**ప్రధాని మోదీ, రాహుల్ గాంధీ సహా సభ్యుల హాజరు**

**'వందేమాతరం'కు చట్టబద్ధ రక్షణ వచ్చిన కొద్ది రోజులకే ఘటన**

**రాజ్యసభ కూడా 'వందేమాతరం'తోనే ముగింపు**

**చివరి రోజు సైతం విపక్షాల నిరసనలు**



(మిగతా 2వ పేజీలో..)

పార్లమెంట్ చరిత్రలో గురువారం అరుదైన ఘట్టం చోటుచేసుకుంది.

## మోదీ, రాహుల్ గాంధీ సభలో ఉండగా.. పార్లమెంట్ చరిత్రలో కొత్త అధ్యాయం!

**ఆరు చరణాల జాతీయ గేయం ఆలాపన**

**ప్రధాని మోదీ, రాహుల్ గాంధీ సహా సభ్యుల హాజరు**

**'వందేమాతరం'కు చట్టబద్ధ రక్షణ వచ్చిన కొద్ది రోజులకే ఘటన**

**రాజ్యసభ కూడా 'వందేమాతరం'తోనే ముగింపు**

**చివరి రోజు సైతం విపక్షాల నిరసనలు**

పార్లమెంట్ చరిత్రలో గురువారం అరుదైన ఘట్టం చోటుచేసుకుంది. వర్షాకాల సమావేశాల చివరి రోజు లోక్‌సభ కార్యకలాపాలు తొలిసారి

(మిగతా 2వ పేజీలో..)



## డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించిన నగర మేయర్

ఆగస్టు 13 విజయ కెరటం ప్రతినిధి

నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లోని కలెక్టరేట్ సమీపంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఈరోజు మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో అశోక్ రెడ్డి, హౌసింగ్ పీడీ లోకి లాల్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,నల్గొండ మాజీ జడ్పిటిసి గుమ్ముల మోహన్ రెడ్డి గార్లు పరిశీలించారు ఈనెల 15న రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి చేతుల మీదుగా ఎంపిక

(మిగతా 2వ పేజీలో..)



## ఖర్గే సభ జరిగిన చోట 'శుద్ధి'.. రాజ్యసభలో రగడ..



**ఖర్గే సభ జరిగిన చోట శుద్ధీకరణ హోమం**

**రాజ్యసభలో ఖర్గే తీవ్ర అభ్యంతరం**

**ఘటన దురదృష్టకరమన్న కేంద్ర మంత్రి జేపీ నడ్డా**

**బీజేపీకి ఆ కార్యక్రమంతో సంబంధం లేదన్న నడ్డా**

**ఘటనపై విచారణ జరుపుతామని హామీ**

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభ నిర్వహించిన ప్రదేశంలో 'శుద్ధీకరణ' పేరుతో హోమం చేయడం రాజకీయ దుమారం రేపింది. ఈ అంశం గురువారం రాజ్యసభను కుదిపేసింది.

(మిగతా 2వ పేజీలో..)

## శ్రీరామకుంట వైకుంఠధామాన్ని ఆహ్లాదకరమైన పార్కు తరహాలో తీర్చిదిద్దుతున్నాం: హరీశ్ రావు

**సిద్దిపేట శ్రీరామకుంట వైకుంఠధామం పనులను పర్యవేక్షించిన హరీశ్**

**పనులు జరగుతున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన మాజీ మంత్రి**

**సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశం**

సిద్దిపేట శ్రీరామకుంట వైకుంఠధామాన్ని సరికొత్త రీతిలో ఒక ఆహ్లాదకరమైన పార్కు తరహాలో తీర్చిదిద్దుతున్నామని మాజీ మంత్రి, స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. సిద్దిపేట పట్టణ పరిధిలోని శ్రీరామకుంట శ్మశానవాటికలో సాగుతున్న సుందరీకరణ పనులను ఆయన ఈరోజు క్షేత్రస్థాయిలో



(మిగతా 2వ పేజీలో..)

విజయకేరటం
తెలుగు దినపత్రిక

## డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించిన నగర మేయర్

మొదటి పేజీ తరువాయి)

చేసిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయనున్నారు.ఈ సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో 22వ వార్డు కార్పొరేటర్ సయ్యద్ సమద్ , మాజీ కౌన్సిలర్ మందడి శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో సుప్రీంకోర్టుకు రాహుల్ గాంధీ

అలహాబాద్ హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. విచారణకు చెందిన కొత్త అఫిడవిట్‌ను దాఖలు చేయాలని జూలై 20వ తేదీన లక్నో బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. ఈడీ విచారణ సమయంలో ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏవైనా డాక్యుమెంట్లు సేకరించారా అని కూడా హైకోర్టు ప్రశ్నించింది. కర్నాటక నివాసి ఎస్ విఘ్నేశ్ సిసిర్ దాఖలు చేసిన రిట్ పిటీషన్ ఆధారంగా కోర్టు ఆదేశాలు ఇచ్చింది. రాహుల్ గాంధీకి ద్వంద్వ పౌరసత్వం ఉన్నట్లు కూడా గతంలో విఘ్నేశ్ ఓ పిల్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

## మోదీ, రాహుల్ గాంధీ సభలో ఉండగా.. పార్లమెంట్ చరిత్రలో కొత్త అధ్యాయం!

మొదటి పేజీ తరువాయి)

'వందేమాతరం'తో ప్రారంభమయ్యాయి. ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ సహా సభ్యులంతా సభలో ఉండగా ఆరు చరణాల జాతీయ గీతాన్ని ఆలపించారు.'వందేమాతరం' ఆలాపన పూర్తయ్యాక లోక్‌సభ నిరవధికంగా వాయిదా పడింది. రాజ్యసభ కూడా జాతీయ గేయంతోనే సమావేశాలను ముగించింది. దీంతో పార్లమెంట్ చరిత్రలో కొత్త అధ్యాయం నమోదైంది.'వందేమాతరం'కు చట్టబద్ధ రక్షణ కల్పించిన కొద్ది రోజులకే ఈ పరిణామం చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ గేయాన్ని ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవడం, పాడకుండా నిరోధించడం నేరంగా పరిగణించేలా కొత్త చట్టం తీసుకొచ్చారు.కేంద్ర హోంశాఖ జనవరి 28న 'వందేమాతరం' ఆలాపనపై మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్రపతి రాక, త్రివర్ణ పతాక ఆవిష్కరణ, గవర్నర్ల ప్రసంగాలు వంటి సందర్భాల్లో ఆరు చరణాలు ఆలపించాలని అందులో సూచించింది.అయితే వర్షాకాల సమావేశాలు మాత్రం తీవ్ర రాజకీయ వేడితో సాగాయి. జులై 20న సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి పలు అంశాలపై అధికార, విపక్షాల మధ్య వాగ్వాదాలు జరిగాయి. సభా కార్యక్రమాలు పలుసార్లు స్తంభించాయి.చివరి రోజు కూడా విపక్ష సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పార్లమెంట్ ప్రాంగణంలోని మకర ద్వారం వద్ద బీజేపీ, విపక్షాలు వేర్వేరుగా నిరసనలు చేపట్టాయి. ఈ గందరగోళం మధ్యే 'వందేమాతరం'తో సభ ప్రారంభం కావడం ఈ సమావేశాల చివరి రోజుకు ప్రత్యేక గుర్తింపుగా నిలిచింది.

## శ్రీరామకుంట వైకుంఠధామాన్ని ఆహ్లాదకరమైన పార్కు తరహాలో తీర్చిదిద్దుతున్నాం: హరీశ్ రావు

మొదటి పేజీ తరువాయి)

పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనుల తీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన... మిగిలిన పెండింగ్ పనులను వేగవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.శ్మశానవాటిక ప్రాంగణంలో పచ్చదనం పెంచేలా మరిన్ని మొక్కలు నాటాలని హరీశ్ సూచించారు. ప్రజల రాకపోకలకు వీలుగా సీసీ రోడ్లు, భద్రత కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో దహన సంస్కారాల కోసం వచ్చే ప్రజలు వెలుతురు లేక ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా... వెంటనే సరైన లైటింగ్ సౌకర్యాన్ని అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. వీటితో పాటు టాయిలెట్లకు తక్షణమే మరమ్మతులు చేపట్టి శుభ్రత ఉండేలా చూడాలన్నారు. పర్యావరణహిత పద్ధతిలో బయోగ్యాస్ ద్వారా దహన సంస్కారాలు నిర్వహించేలా చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరారు.

## మోదీ, రాహుల్ గాంధీ సభలో ఉండగా.. పార్లమెంట్ చరిత్రలో కొత్త అధ్యాయం!

మొదటి పేజీ తరువాయి)

వర్షాకాల సమావేశాల చివరి రోజు లోక్‌సభ కార్యకలాపాలు తొలిసారి 'వందేమాతరం'తో ప్రారంభమయ్యాయి. ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ సహా సభ్యులంతా సభలో ఉండగా ఆరు చరణాల జాతీయ గీతాన్ని ఆలపించారు.'వందేమాతరం' ఆలాపన పూర్తయ్యాక లోక్‌సభ నిరవధికంగా వాయిదా పడింది. రాజ్యసభ కూడా జాతీయ గేయంతోనే సమావేశాలను ముగించింది. దీంతో పార్లమెంట్ చరిత్రలో కొత్త అధ్యాయం నమోదైంది.'వందేమాతరం'కు చట్టబద్ధ రక్షణ కల్పించిన కొద్ది రోజులకే ఈ పరిణామం చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ గేయాన్ని ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవడం, పాడకుండా నిరోధించడం నేరంగా పరిగణించేలా కొత్త చట్టం తీసుకొచ్చారు.కేంద్ర హోంశాఖ జనవరి 28న 'వందేమాతరం' ఆలాపనపై మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్రపతి రాక, త్రివర్ణ పతాక ఆవిష్కరణ, గవర్నర్ల ప్రసంగాలు వంటి సందర్భాల్లో ఆరు చరణాలు ఆలపించాలని అందులో సూచించింది.అయితే వర్షాకాల సమావేశాలు మాత్రం తీవ్ర రాజకీయ వేడితో సాగాయి. జులై 20న సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి పలు అంశాలపై అధికార, విపక్షాల మధ్య వాగ్వాదాలు జరిగాయి. సభా కార్యక్రమాలు పలుసార్లు స్తంభించాయి. చివరి రోజు కూడా విపక్ష సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పార్లమెంట్ ప్రాంగణంలోని మకర ద్వారం వద్ద బీజేపీ, విపక్షాలు వేర్వేరుగా నిరసనలు చేపట్టాయి. ఈ గందరగోళం మధ్యే 'వందేమాతరం'తో సభ ప్రారంభం కావడం ఈ సమావేశాల చివరి రోజుకు ప్రత్యేక గుర్తింపుగా నిలిచింది.

# ఎన్డీఎస్ఏ సూచనల మేరకే మేడిగడ్డ పునరుద్ధరణ

మొదటి పేజీ తరువాయి)

ముందుకెళ్లాలని వారికి సూచించారు. ఎల్లంపల్లితో పాటు దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల నుంచి సాధ్యమైనంత మేరకు ఎత్తిపోతలు చేపట్టాలన్నారు. రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డితో కలిసి నీటి పారుదల శాఖపై బుధవారం హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ)లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో అందుబాటులో ఉన్న గోదావరి జలాలను గరిష్ట స్థాయిలో వినియోగించుకోవాలని ఆదేశించారు. దేవాదుల నుంచి గతంలో ఎన్నడూ లేని విధంగా 9 పంపులతో ఎత్తిపోతలు చేపట్టామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల నుంచి ఎత్తిపోతలకు సంబంధించి ఏవైనా చిన్న చిన్న సమస్యలుంటే వాటి పరిష్కారంపై అధికారులు ప్రత్యేకంగా దృష్టిసారించాలని సీఎం సూచించారు. గోదావరి జలాలు సముద్రంలో కలవకుండా సాధ్యమైనంత వరకు ఎత్తి పోసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ ఏడాది సాగు, తాగు నీరుకు ఇబ్బందులు లేకుండా నీటి పారుదల శాఖ అధికారులు ముందస్తు ప్రణాళికతో ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టాలన్నారు. రాష్ట్రంలో చివరి దశలో ఉన్న పలు ప్రాజెక్టుల కింద కొన్ని గ్రామాలు, కొద్ది పాటి వ్యవసాయ భూములకు పరిహారం చెల్లింపు అంశాలు పెండింగ్‌లో ఉన్నాయనీ, వాటిని వెంటనే చెల్లించేందుకు కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. భూములు కోల్పోయిన రైతులు, ఆస్తులు కోల్పోయిన ప్రజలకు పరిహారం చెల్లింపులో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీటి పారుదల, రెవెన్యూ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ముంపు గ్రామాలు వాస్తవ పరిస్థితి, పరిహారం, పునరావాసానికి సంబంధించి నివేదిక రూపొందించాలన్నారు. తక్షణ ప్రభావం పడే గ్రామాలకు వెంటనే పరిహారం చెల్లించాలని సూచించారు. హుస్నాబాద్ నియోజక వర్గంలోని బస్వాపూర్, గౌరవెల్లి ప్రాజెక్టులకు సంబంధించి మిగిలిన చిన్న చిన్న పనులు పూర్తి చేస్తే నీరు నింపే అవకాశం ఉంటుందని సీఎం తెలిపారు. ఈ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గట్టు, గూడెందొడ్డి ఎత్తిపోతల పథకం సామర్థ్యం పెంపునకు సంబంధించి సమగ్ర అధ్యయనం చేయాలని రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సేకరించాల్సిన భూమి, పరిహారం, ఇతర అంశాలపై నివేదిక రూపొందించాలన్నారు. గూడెందొడ్డి పంప్డ్‌స్టోరేజీ ప్రాజెక్టుకు సంబంధించి కన్సల్టెంట్ ను నియమించాలని ఆదేశించారు. కన్సల్టెంట్ నియామకంలో నైపుణ్యం, గత చరిత్రను పరిగణలోకి తీసుకుని ఎంపిక చేయాలన్నారు. గోదావరి, కృష్ణా బేసిన్లలోని ఆయకట్టు కింద ఉన్న రైతులు ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమీక్షలో ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి వి.శేషాద్రి, సెక్రటరీ మాణిక్ రాజ్, రాష్ట్ర నీటి పారుదల శాఖ కార్యదర్శి ఈ.శ్రీధర్, ఆర్అండ్ఆర్ కమిషనర్ శివ కుమార్ నాయుడు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఖర్గే సభ జరిగిన చోట 'శుద్ధి'.. రాజ్యసభలో రగడ..

మొదటి పేజీ తరువాయి)

ఖర్గే తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయగా.. కేంద్ర మంత్రి జేపీ నడ్డా స్పందించారు. ఈ ఘటన దురదృష్టకరమని పేర్కొన్నారు. బీజేపీ ఇలాంటి చర్యలను సమర్థించదని స్పష్టం చేశారు. ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీ రామ్‌లీలా మైదానంలో ఆగస్టు 8న ఖర్గే 'విజయ శంఖనాద' సభ నిర్వహించారు. రెండు రోజుల తర్వాత శ్రీరామ్ సేనకు చెందిన కార్యకర్తలు అక్కడ హోమం చేసి వేదికను 'శుద్ధి' చేసినట్లు వార్తలు వచ్చాయి. దీంతో కాంగ్రెస్ తీవ్రంగా మండిపడింది.రాజ్యసభలో ఖర్గే మాట్లాడుతూ.. తన సభకు లక్షలాది మంది హాజరయ్యారని చెప్పారు. తాను ఏ మతం లేదా వర్గం గురించి మాట్లాడలేదన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపైనే మాట్లాడానని తెలిపారు. అయినా తన ప్రసంగం తర్వాత వేదికకు శుద్ధి చేయడం ఏంటని ప్రశ్నించారు. ఇది ప్రజాస్వామ్య పద్ధతేనా? రాజ్యాంగాన్ని ఎలా కాపాడుతున్నారని నిలదీశారు. ఈ ఘటనను ఖండించిన రాజ్యసభ ఛైర్మన్.. అంటరానితనం కంటే పెద్ద పాపం మరొకటి లేదని వ్యాఖ్యానించారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సూచించారు.ఖర్గే దళితుడు కావడంతోనే శుద్ధి చేశారని ఉత్తరాఖండ్ కాంగ్రెస్ అధ్యక్షుడు గణేశ్ గోదియాల్ ఆరోపించారు. దీనికి బీజేపీ రాష్ట్ర నేత ఖజన్ దాస్ స్పందించారు. ఖర్గే సభలో చేసిన కొన్ని నినాదాలు సనాతన వర్గాల మనోభావాలను దెబ్బతీశాయని చెప్పారు. రామ్‌లీలా మైదానం మతపరమైన ప్రాధాన్యం ఉన్న ప్రాంతమని తెలిపారు.శుద్ధి కార్యక్రమంతో బీజేపీకి సంబంధం లేదని నడ్డా స్పష్టం చేశారు. ఘటనపై విచారణ జరుపుతామని హామీ ఇచ్చారు.

## సీడ్ యాక్సెస్ రోడ్డు, స్టీల్ బ్రిడ్జి ప్రారంభోత్సవం సందర్భంగా చంద్రబాబు తీవ్ర భావోద్వేగం

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో మరో సువర్ణాధ్యాయం ఆవిష్కృతమైంది. రాజధాని రవాణా వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే ఈ-3 సీడ్ యాక్సెస్ రోడ్డు రెండో దశతో పాటు, విజయవాడ-మంగళగిరి హైవేను అనుసంధానిస్తూ బకింగ్‌హామ్ కెనాల్‌పై నిర్మించిన నూతన స్టీల్ బ్రిడ్జిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారికంగా ప్రారంభించారు. ఉండవల్లి వద్ద ప్రత్యేక శిలాఫలకాన్ని ఆవిష్కరించిన సీఎం, అనంతరం స్వయంగా కాలినడకన వెళ్లి స్టీల్ బ్రిడ్జి నిర్మాణాలు, రహదారి సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో రైతులు, స్థానికులను ఉద్దేశించి ఆయన అత్యంత భావోద్వేగంగా ప్రసంగించారు.రాజధాని అమరావతి నిర్మాణం కోసం భూములిచ్చిన అన్నదాతలు చేసింది కేవలం భూత్యాగం మాత్రమే కాదని, రాబోయే తరాలకు, ప్రపంచానికే ఆలోచింపజేసే ఒక గొప్ప స్ఫూర్తినిచ్చారని సీఎం చంద్రబాబు కొనియాడారు. రాజధాని నిర్మాణంలో రైతులను నేరుగా భాగస్వాములను చేయాలనే మహోన్నత ఆలోచనతోనే తాము ల్యాండ్ పూలింగ్ విధానాన్ని తీసుకొచ్చామని ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వంపై ఉంచిన నమ్మకంతో నోటిఫికేషన్ ఇచ్చిన కేవలం 58 రోజుల్లోనే 29 వేల మంది రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 33 వేల ఎకరాల భూమిని ఇచ్చారని, ప్రపంచంలో ఎక్కడా ఇలాంటి ఉదారత చూడలేమని చెబుతూ అమరావతి రైతాంగానికి శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని వ్యాఖ్యానించారు.ఉమ్మడి రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొన్న క్లిష్ట పరిస్థితులను స్మరించుకుంటూ, నాడు మనకు రాజధాని ఎక్కడ నిర్మించాలో, ఎటు వెళ్లాలో తెలియని గందరగోళం నెలకొందని తెలిపారు. శివరామకృష్ణన్ కమిటీ నివేదికలు, మెజారిటీ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రానికి నడిబొడ్డున ఉన్న అమరావతిని రాజధానిగా ఎంపిక చేశామని చెప్పారు. నాడు ఏమీ లేని శూన్యం నుంచి నేడు ప్రపంచం గర్వించే రీతిలో స్వయంగా రాజధానిని నిర్మించుకునే స్థాయికి చేరుకున్నామని ఆనందం వ్యక్తం చేశారు. హైదరాబాద్ అభివృద్ధిని ప్రస్తావిస్తూ... నాడు ఉమ్మడి రాష్ట్రంలో సైబరాబాద్, హైటెక్ సిటీ నిర్మిస్తుంటే చాలామంది హేళనగా మాట్లాడి ఎగతాళి చేశారని సీఎం గుర్తుచేశారు. కానీ నేడు తెలంగాణ తలసరి ఆదాయంలో దేశానికే ఆదర్శంగా నిలిచిందంటే ఒక నాయకుడిగా తనకు ఎంతో గర్వంగా ఉందన్నారు. నాడు చేసిన అభివృద్ధి వల్ల అక్కడ 42 శాతం మంది ప్రజలు బాగుపడ్డారని, మిగిలిన 58 శాతం ఉన్న మన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కూడా ఒక సమర్థవంతమైన, ప్రపంచస్థాయి రాజధాని కావాలనే దృఢ సంకల్పంతోనే అమరావతికి శ్రీకారం చుట్టానని స్పష్టం చేశారు. సైబరాబాద్ నిర్మాణం కోసం తాను అమెరికా వెళ్తే, అమరావతి ప్రపంచంలోనే అత్యుత్తమ నగరం కావాలని తొలిసారి సింగపూర్ వెళ్లానని చెప్పారు. ఈ నగరంలో కేబుళ్లు ఏవీ పైన కనిపించవని, పూర్తి పర్యావరణహితంగా ప్రపంచంలోనే నంబర్ వన్ గ్రీన్ సిటీగా అమరావతి నిలవబోతోందని ధీమా వ్యక్తం చేశారు. గతంలో అమరావతిని కేవలం 'గ్రాఫిక్స్' అని విమర్శించిన వారు ఇప్పుడు ప్రత్యక్షంగా వచ్చి చూస్తే ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి ఏంటో కళ్లకు కట్టినట్లు తెలుస్తుందని సూచించారు.ఈ మహోన్నత కార్యక్రమంలో మంత్రులు పి. నారాయణ, నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్, కొలికపూడి శ్రీనివాస్, ఎంపీ భాష్యం రామకృష్ణతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, సీఆర్‌డీఏ అధికారులు, వేలాది మంది అమరావతి రైతులు, స్థానికులు పాల్గొన్నారు.



# వరి వేసుకోకండి .నష్టపోకండి- జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ రైతులకు విజ్ఞప్తి

**ఆగస్టు 13 విజయకెరటం ప్రతినిధి**

ఈ ఖరీఫ్ సీజన్ సమయం ముగిసినందున జిల్లాలోని రైతులు ఎట్టి పరిస్థితులలో వరి వేయవద్దని, వరి వేస్తే నష్టపోవాల్సి వస్తుందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. వ్యవసాయ అధికారులు మరోసారి క్షేత్రస్థాయిలో ప్రతి రైతు పొలం వద్దకు వెళ్లి రైతులు వరి వేయకుండా అవగాహన కల్పించాలన్నారు. వరి పంట వేసేందుకు పెట్టే పెట్టుబడి, నీటి లభ్యత, వర్షాలు, భూగర్భ జలాలు, కూలీల పెట్టుబడి అన్నింటిని రైతులకు వివరించి చెప్పి వరి పంట జోలికి వెళ్లకుండా ఆరుతడి పంటలు వేసుకునేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా, తిప్పర్తి మండల కేంద్రం శివారులో వరి సాగుకు భూములు సిద్ధం చేసుకుంటున్న రైతులు మోహన్, పరశురాం, ఖాదర్ తదితరులతో మాట్లాడారు. వరి పంటకు సాగునీటి అవకాశాలే లేవని, అలాంటప్పుడు వరి ఎందుకు వేస్తున్నారని జిల్లా కలెక్టర్ ప్రశ్నించారు. బలవంతంగా వరి సాగు చేస్తే నష్ట పోవలసి వస్తుందని రైతులతో చెప్పారు. ఆరతడి పంటలు వేసుకుంటే నష్టం లేకుండా, ఆదాయం వస్తుందని తెలియజేస్తూ ఆరుతడి పంటలపై అవగాహన కల్పించారు.ఎల్ నినో ప్రభావం వల్ల ఈ సంవత్సరం వర్షాలు కురిసే అవకాశం లేదని, వచ్చే ఖరీఫ్ సీజన్ వరకు వర్షాలు కురిసే అవకాశం లేనందున ప్రస్తుతం వరి వేసుకునేందుకు పరిస్థితులు అనుకూలంగా లేవని, అంతేకాక ప్రాజెక్టుల నుండి కూడా సాగునీరు వచ్చే అవకాశం లేదని, శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల నుండి కూడా సాగునీరు రాదని, వర్షం లేకపోవడం, ప్రాజెక్టుల ద్వారా సాగునీరు లేకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లలో నీరు తగ్గిపోయిందని తెలిపారు. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని రైతులు వరి పంట వేసుకోవద్దని, అనవసరంగా ఇబ్బందులు పడవద్దని అన్నారు. వరి పంట వేసుకున్నట్లయితే మధ్యలోనే పంట ఎండిపోతుందని, ఇదివరకే చాలా చోట్ల బోర్లలో తక్కువ నీరు వస్తున్నదని,వరి పైన పెట్టిన పెట్టుబడి కూడా రైతుకు గిట్టుబాటు కాదని ,వరి పంట స్థానంలో ఆరుతడి పంటలు వేసుకోవాలని, సెప్టెంబర్ చివరివరకే ఆరుతడి పంటలు వేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. తిప్పర్తి మండల కేంద్రం శివారులో చౌడు భూముల్లో రైతులు వరి పంటకు సిద్ధం చేయడాన్ని గమనించిన కలెక్టర్ చౌదు భూముల్లో మినుములు, పెసర వంటి పంటలు వేసుకోవాలని, మినుము, పెసర



పంటలకు పెట్టుబడి తక్కువని, ఎకరాకు 8000 చొప్పున ఆదాయం వస్తుందని, అదే వరి పంటకు పెట్టుబడి ఎక్కువని, పొరపాటున నీళ్లు లేక, వర్షం రాక పెట్టిన పెట్టుబడి కూడా రాక రైతు అప్పుల పాలు కావాల్సి వస్తుందని అన్నారు. చవుడు భూములలో జిప్సం వేసుకున్నట్లయితే మినుము, పెసర పంటల లాంటివి సులభంగా తీసుకోవచ్చని, అంతేకాక చౌడు నెలల్లో రేగు, కూరగాయలు, ఇతర ఉద్యాన పంటలు కూడా వేసుకునేందుకు అవకాశం ఉందని, ఈ దిశగా రైతులు ఆలోచించి ఆరుతడి పంటలు ,ఉద్యాన పంటలు వేసుకునేలా చూడాల్సిందిగా ఆయన వ్యవసాయ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ అధికారులు వారి పరిధిలోని ప్రతి రైతు ను ప్రత్యక్షంగా కలిసి పంట వివరాలను తెలుసుకొని వరి పంట సాగు చేయవద్దని, వరి పంట సాగు చేయడం వల్ల కలిగే నష్టాలను లెక్కలతో సహా వివరించాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. రైతులు యూరియా గురించి జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతూ అన్ని షాపులలో యూరియా దొరికే విధంగా అవకాశం కల్పించాలని, యాప్ ద్వారా యూరియా బుక్ చేయడం వల్ల వెంటనే స్టాకు అయిపోతున్నదని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు జిల్లా కలెక్టర్ స్పందిస్తూ యూరియా ఇండెంట్ పంపాల్సిందిగా జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ ను ఆదేశించారు.వ్యవసాయ సహాయ సంచాలకులు విజయేందర్ రెడ్డి, సన్నీ రాజ్, గిరిరాజు ,ఏవో శ్రీనివాస్, ఏ ఈ ఓ సంతోషి, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# దళితవాడ,ఎస్టీవాడ లో సిసి రోడ్డు నిర్మించాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య డిమాండ్**

**వరంగల్ ప్రతినిధి విజయ కెరటం ఆగస్టు 13 :**

ఖిలా వరంగల్ చమన్ నుండి ఎస్సీ దళితవాడ ఎస్టి ఏరియా వరకు రోడ్లు గుంతల మయమై ఉన్న రోడ్ ను నిర్మించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య మున్సిపల్ అధికారులను కోరారు.ఖిలా వరంగల్ ఏరియా ప్రజలు సర్వే లో భాగంగా గురువారం చమన్ అంబేద్కర్ సెంటర్ వద్ద పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నలిగంటి రత్నమాల అధ్యక్షతన ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య విచ్చేసి మాట్లాడుతూ..ఖిలా వరంగల్ మండలం సమస్యలు తెలుసుకోవడానికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సర్వే చేయగా కొన్ని కొన్ని ఏరియాలలో సిసి రోడ్లు లేక, కొన్ని వాడలలో సిసి రోడ్ డ్రైనేజీ లేక మట్టి రోడ్డుతో శిథిలావస్థలో ఉన్న వాడలలో వెంటనే రోడ్డును నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రోడ్డు గుంతల మయంగా ఉండడంవల్ల ప్రజలు నడవడానికి వాహనాలు తిరగడానికి ఇబ్బంది అవుతున్నా కూడా ఇప్పటివరకు ఆ రోడ్డును నిర్మించకపోవడం చాలా దారుణమైన విషయమని తెలిపారు. చాలా కాలం నుండి ఈ రోడ్డు అధ్వాన్నంగా ఉండడం స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు చూస్తూనే ఉన్నారు గాని పట్టించుకున్న పాపాన పోవట్లేదని విమర్శించారు.అనంతరం ప్రభుత్వ పాఠశాలని సందర్శించి అక్కడ సమస్యలు తెలుసుకోగా విద్యార్థినీ విద్యార్థులకు సరియైన నాణ్యమైన భోజనం అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. వారానికి మూడుసార్లు కోడిగుడ్లు మాత్రమే ఇస్తున్నారు కానీ చికెన్



పెట్టట్లేదని విద్యార్థినీ విద్యార్థులు తెలిపారు. వర్షం వస్తే ఎనిమిదవ తరగతి గదిలో పైకప్పు పెచ్చులు ఊడి పడుతున్నాయని విద్యార్థులు తెలిపారు. వెంటనే ప్రభుత్వాధికారులు ప్రభుత్వం స్పందించి పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలని సిహెచ్ రంగయ్య డిమాండ్ చేశారు. ఈ సర్వేలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు వల దాసు దుర్గయ్య కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ ఉసిల్ల కుమార్ ఖిలా వరంగల్ ఏరియా కమిటీ నాయకులు ఆవుల ఉదయ్, భవాని,జ్యోతి, స్థానిక నాయకులు ప్రజాసంఘాల బాధ్యులు నలిగంటి చంద్రమౌళి, రవికుమార్, చందర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

**ధర్మోజిగూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మా**

**చౌటుప్పల్ ఆగస్టు 13 విజయ కెరటం ప్రతినిధి సయ్యద్ బాయ్**

విద్యాభివృద్ధికి సంక్షేమ పథకాలు అందజేయడంలో ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ధర్మోజిగూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మా అన్నారు. చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం మండల పరిషత్ ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు ఏపీఎం యాదయ్యతో కలిసి ఏకరూప దుస్తులను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జువ్వి నర్సింహ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు, మధ్యాహ్న భోజనం ప్రభుత్వం అందజేస్తుందన్నారు. ఏకరూప దుస్తులతో పాటు ఉచితంగా పుస్తకాల పంపిణీ చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో ఉదయం విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు సైతం సిద్ధం చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పకీరు శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు సామిడి సంధ్య, రాచకొండ భార్గవ్, జీడిముడ్ల శోభ, గునుగంటి వెంకటేశం, జంగం వెంకటమ్మ, సిసి మామిళ్ళ నర్సింహ్మా, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గూడురు సునీత, వివోఏ సంతోష, మౌనిక, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రభుత్వ హామీల కమిటీ చైర్మన్గా ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్.

**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ఆగస్టు 13. విజయ కెరటం .**




ప్రభుత్వ హామీల కమిటీ చైర్మన్గా ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. తెలంగాణ శాస న మండలిలో జరిగిన 2026--27 ప్రాథమిక సమావేశం లో చైర్మన్గా పాల్గొని కమిటీ కార్యకలాపాలపై చర్చించా రు.ఈ సందర్భంగా గౌరవ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ , కమిటీ సభ్యులు భాను ప్రసాద్ , రవీందర్ , మధుసూదన్ , లెజిస్లేటివ్ సెక్రటేరియట్ అధికారులు నరసింహాచారి , తిరుపతి ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ కి శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.ప్రభుత్వం శాసనసభలో ఇచ్చిన హామీల అమలును సమర్థవంతంగా పర్యవేక్షిస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలు సకాలంలో నెరవేరేలా కృషి చేస్తానని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తెలిపారు.

# పెండింగ్ డిఎ లను వెంటనే విడుదల చేయాలి



**డిండి ఆగస్టు 13 ( విజయకేరటం) ప్రతినిధి**

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ( USPC) పిలుపు మేరకు నాలుగు దశల పోరాటంలో భాగంగా నేడు గుండ్లపల్లి మండల ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ గారికి భోజన విరామ సమయంలో మెమోరండం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గండమల్ల రామారావు మాట్లాడుతూ పి ఆర్ సి ని వెంటనే ప్రకటించి, పెండింగ్ డిఎ లను విడుదల చేసి మరియు నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉపాధ్యాయ సమస్యలు అన్నీ కూడా విద్యార్థుల సమస్యలే అని తెలియజేస్తూ తక్షణమే ఈ సమస్యలకు పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పవన్, కోశాధికారి రాంబాబు, FWF కన్వీనర్ ఖాజా రెహమతుల్లా మరియు సీనియర్ నాయకులు తిరుపతయ్య, యాదయ్య, బుజ్జిరాని, షాహిన్, అనిత ,పావని, తెరిసా, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల పట్ల దాతృత్వం చాటిన బోరం ప్రకాశ్ రెడ్డి

**చౌటుప్పల్ ఆగస్టు 13 విజయ కెరటం ప్రతినిధి సయ్యద్ భాయ్**



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని తూర్పుగూడెం మరియు మందోల్లగూడెం ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల పట్ల మాజీ ఉపసర్పంచ్, బిఆర్ఎస్ నాయకులు బోరం ప్రకాశ్ రెడ్డి దాతృత్వాన్ని చాటుకున్నారు. తూర్పుగూడెం ప్రాథమిక పాఠశాలలోని 25 మంది విద్యార్థులకు, మందోల్లగూడెం ప్రాథమిక పాఠశాలలోని 11 మంది విద్యార్థులకు ఆయన షూలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈనాటి చిన్నారులే రేపటి భావి భారత పౌరులు అని పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అలాగే విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయ బృందం నిరంతరం ప్రోత్సహించాలని సూచించారు.విద్యార్థుల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందించడానికి సిద్ధంగా ఉంటానని బోరం ప్రకాశ్ రెడ్డి తెలిపారు. షూలు అందుకున్న చిన్నారులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తూర్పుగూడెం ప్రాథమిక పాఠశాల ఏఏపీసీ చైర్మన్ పిట్టల సంతోష్, 7వ వార్డు సభ్యుడు మానే రవికుమార్, 8వ వార్డు సభ్యుడు గుండు శ్రీశైలం, తూర్పుగూడెం ప్రధానోపాధ్యాయులు ఎస్. పరమేష్, ఉపాధ్యాయురాలు జి. వరలక్ష్మి, మందోల్లగూడెం ప్రధానోపాధ్యాయురాలు ఎన్. సంధ్య, గ్రామ టీఆర్ఎస్ యువకులు గుండు ప్రశాంత్, నిలిగొండ రఘు తదితరులు పాల్గొన్నారు.

